క్లుప్తంగా

సంప్రదాయాలను పాటించాలి



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: హిందువుల పండగలకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని, దీంట్లో ప్రధానమైనది సంక్రాంతి అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక డీఆర్ఎన్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి ప్రాధాన్యతను నేటి తరం విద్యార్థులు తెలుసుకోని ఆచరించాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. నరసన్నపేటలోని ఎల్‌వీఆర్, పద్మావతి డిగ్రీ కళాశాలల్లోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వెంకటరావు

జలుమూరు: సైరిగాం గ్రామానికి చెందిన ముద్దాడ సత్యం పక్షవాతంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీరు మజ్జి వెంకటరావు గురువారం ఆస్పత్రికి వెళ్లి పింఛను అందించారు. వలంటీర్‌ను సర్పంచ్ ధర్మాన అనిత, అల్లాడ సొసైటీ మాజీ అధ్యక్షుడు పి.ముసలినాయుడు అభినందించారు.

దోమతెరల పంపిణీ



దోమతెరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవి

జలుమూరు: యలమంచిలిలో 600 దోమ తెరలను సర్పంచ్ మెండ రవి కుమార్ గురువారం పంపిణీ చేశారు. దోమతెరలను తన సోదరుడు జగన్ సమకూర్చారన్నారు. దోమతెరల వినియోగం వల్ల మలేరియా, డెంగీ జ్వరాలకు దూరంగా ఉండవచ్చన్నారు. గ్రామంలో విద్యా అభివృద్ధితోపాటు పంచాయతీ అభివృద్ధికి తన సోదరుడు జగన్ అన్ని విధాలా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

మన సంస్కృతిని భావితరాలకు అందించాలి



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

జలుమూరు: మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పలువురు వక్తలు అన్నారు. శ్రీముఖలింగం పరిధి రాధా గోవింద ఆలయ సమీపంలో సంక్రాంతి సందర్భంగా కమిటీ సభ్యులు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు బొంగు కోమలి, హేమ, సూరా జయలక్ష్మి నిలిచారు. వీరికి పెద్దలు బలరామ్, దేవా, ఉపేంద్ర బహుమతులు అందించారు.

బోరు ప్రారంభం



బోరును ప్రారంభిస్తున్న పడాల లక్ష్మణరావు

కొత్తూరు: మండల కేంద్రంలోని లోతుగెడ్డ శ్మశాన వాటికి వద్ద ఏర్పాటు చేసిన బోరును వైఎస్సార్‌సీపీ నాయకుడు పడాల లక్ష్మణరావు గురువారం ప్రారంభించారు. సుమారు లక్ష రూపాయలతో తవ్వించిన బోరును ప్రజలు వినియోగించుకోవాలని లక్ష్మణరావు కోరారు. గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటికీ తాగు నీటి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాను చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీలో పలు వీధుల్లో పైపులైన్లు వేయడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాలుగు లెప్రసీ కేసులు గుర్తింపు

జలుమూరు: ఎల్సీడీసీ స్క్రీనింగ్ ద్వారా మండల పరిధిలో నాలుగు లెప్రసీ కేసులు గుర్తించామని జలుమూరు మెడికల్ అధికారి చల్ల వంశీకృష్ణ అన్నారు. అచ్చుతాపురం, జలుమూరు, సైరిగాం పీహెచ్‌సీల్లో గురువారం కొత్తగా నిర్ధారించామన్నారు. వీరికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. బ్రైట్ ఫ్యూచర్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అక్కచెల్లెమ్మలకు.. ఆసరా

- మూడు విడతలుగా రుణమాఫీ
- బకాయి రుణాలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ
- నాలుగో విడతకు రంగం సిద్ధం
- పాతపట్నం మండలంలో 1,080 సంఘాలకు లబ్ధి

ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంఘాలకు రుణమాఫీ అమలు చేసి అండగా నిలిచారు. వైఎస్సార్ ఆసరా పేరిట పాతపట్నం మండలం పరిధిలో 1080 స్వయంశక్తి సంఘాలకు మూడు విడతల్లో రుణమాఫీ చేయడంతో అక్కచెల్లెమ్మల్లో ఆనందం వ్యక్తమవుతోంది. స్వయం సహాయక బృందాల ఉత్పాదకను మెరుగుపరచడంతోపాటు గత ప్రభుత్వ హయాంలో బ్యాంకుల్లో బకాయి రుణాలను తిరిగి చెల్లించేందుకు వైఎస్సార్ ఆసరా పథకం దోహదపడుతోంది. 2019 ఎన్నికల నాటికి బ్యాంకుల్లో ఉన్న రుణాలను ఈ ప్రభుత్వం నాలుగు విడతల్లో చెల్లిస్తోంది.

-పాతపట్నం



తామరలో స్వయం శక్తి సంఘాల మహిళలు

మండలం	పాతపట్నం
పంచాయతీలు	34
గామాలు	112
స్వయం సహాయ సంఘాలు	1,080
మొత్తం సభ్యులు	11,369
ఒక్కో ఏడాదికి జమ	రూ.5,25,27,967
మొత్తం	రూ.20,88,98,278

రుణపడి ఉంటాం



నేను కూలీ పనులు చేసుకుంటున్నాను. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం.. మూడు విడతల్లో మా సంఘానికి నగదు జమైంది. ఆ డబ్బును ఇంటి ఖర్చులకు ఉపయోగించాను. మా కుటుంబం జగనన్నకు రుణపడి ఉంటుంది.

– మాలువ అచ్చమ్మ, ఝాన్సీబాయి స్వయం శక్తి సంఘం, బైదలాపురం

అప్పులు తీర్చుకున్నాం



ఈ ప్రభుత్వంలో మాకు అంతా మంచే జరిగింది. మేము వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాం. డ్వాక్రా అప్పుల ఊబిలో ఉన్న మా సంఘానికి జగనన్న ప్రభుత్వం చేయూత ఇచ్చింది. నాకు మూడు విడతల్లో అందిన నగదుతో కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటున్నాం. ప్రతి నెలా వితంతు పింఛన్ కూడా వస్తోంది.

– సిరిపురం నాగమ్మ, శ్రీనీలమణిదుర్గ స్వయంశక్తి సంఘం, అచ్చుతాపురం

త్వరలో నాలుగో విడత..



వైఎస్సార్ ఆసరాలకు సంబంధించి నాలుగో విడతకు అంతా సిద్ధం చేశాం. మా పరిధిలోని 1,080 స్వయం శక్తి సంఘాలకు మూడు విడతల్లో కలిపి రూ.20,88,98,278 ఇంత వరకు అందించాం. నాలుగో విడత ప్రక్రియ జరుగుతోంది.

– పి.మనోరత్నం, ఏపీఎం, పాతపట్నం

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



జలుమూరు: కరకవలసలో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీముఖలింగం సచివాలయ పరిధిలోని కరకవలసలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో రోడ్లు, కాలవలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి వెస్సార్‌సీపీ నాయకులు సేపాన మోహన్, బొంగు గోవింద రావు కోరారు. మౌలిక వసతులను మండల పరిషత్, గడపగడప నిధులతో కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, పార్టీ మండల నాయకులు కనుసు సీతారాం, అల్లాడ, పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, ఎంపీటీసీలు కె.హరి ప్రసాద్, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, ముసలి నాయుడు, పంచిరెడ్డి రాజారావు, బి.వి.రమణ, లాడి రమేష్ గుప్తా, బగ్గు లక్ష్మణరావు, పల్లి రమణ, చింతాడ వెంకటరావు, కోన దామోదరరావు, ఇప్పిలి బాలకృష్ణ, వెలమల అసిరినాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభం..

శ్రీముఖలింగంలో రూ.20.80 లక్షలో నిర్మించిన హెల్త్ క్లినిక్, రూ.21.80 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే కృష్ణదాస్ ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. ఏడీ రవీంద్ర భారతి, ఏఓ కె.సురేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: తమ్మయ్యపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న చిరంజీవినాగ్

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ అజెండా..

ఆమదాలవలస రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. కలివరం పంచాయతీ పరిధి తమ్మయ్యపేట, కంచరాపువానిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రాజకీయాలకు అతీతతంగా అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గురుగుబెల్లి గిరి, ఆగస్తి నారాయణరావు, కూటికుప్పల సన్యాసిరావు, చిగురుపల్లి దశరథ, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏపీఎం కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి హరీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని బూరగాం గ్రామ సచివాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమానికి హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఏపీఎం మనోరత్నం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, నాయకులు ప్రహల్లాద పుల్లాయ్, ఎస్.శ్రీనివాసరావు, మురళీ ఆప్టో, సర్పంచ్ బిజిలి పుల్లాయ్, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



పాతపట్నం: పెద్దసీది జెడ్పీహెచ్ఎస్‌లో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



బూర్జ: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

బూర్జ: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. మండలంలోని బూర్జ హైస్కూల్‌లో గురువారం ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో విజేతలు జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలియజేశారు. ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, ఎంఈఓ ఎస్.శ్యామసుందరరావు, బి.ధనుంజయరావు, పలువురు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నం: పెద్దసీది జెడ్పీహైచ్ఎస్‌లో ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం చేయాలి

- టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

పాతపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను పూర్తిచేయాలని, రైతులు తమ పేర్లు సరిచూసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ అన్నారు. మండలంలోని ఆర్.ఎల్.పురంలో భూముల రీ సర్వేపై గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో సబ్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు రీసర్వేకు పూర్తిగా సహకరించాలన్నారు. రీసర్వేలో ప్రస్తుతం ఉన్న రైతులు తమ పేర్లు రికార్డుల్లో నమోదు చేసుకోవాలన్నారు. పాత రికార్డుల్లో కుటుంబ సభ్యులు ఉంటారని, ఇప్పుడు మీ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వారసత్వ భూములకు మీ పేర్లు పెట్టుకోవాలన్నారు. తహసీల్దార్ రవిచంద్ర, డీటీ ప్రసాదరావు, మండల సర్వేయర్ రామగణపతి, ఆర్.భువన్‌కుమార్ పాల్గొన్నారు.



భూముల పత్రాలను పరిశీలిస్తున్న టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్

చిరు వ్యాపారులకు జగనన్న తోడు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: జగనన్న తోడు పథకం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వ అండగా నిలుస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 8 విడతల్లో చిరువ్యాపారులకు నగదు ఇవ్వటం జరిగిందన్నారు. జగనన్న తోడు ద్వారా పాతపట్నం నియోజకవర్గంలో 1,230 మంది లబ్ధిదారులకు అవసరమైన నిధులు విడుదల చేయటం జరిగిందన్నారు. హిరమండలం నుంచి 289 మంది లబ్ధిదారులు, కొత్తూరు నుంచి 231 మంది, ఎల్.ఎన్.పేట నుంచి 296 మంది, మెళియాపుట్టి నుంచి 61 మంది, పాతపట్నం నుంచి 353 మంది లబ్ధిదారులకు మొత్తంగా రూ.1.30 కోట్లు విడుదల చేయటం జరిగిందన్నారు. చిరువ్యాపారుల కళ్లల్లో ఆనందం చూసేందుకు జగనన్న ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు.

సంక్షిప్తంగా..

ఆకట్టుకున్న చెంచుల నృత్యం



నరసన్నపేట మండల కేంద్రంలోని చెంచులు సందడి చేశారు. గుండవల్లిపేటకు చెందిన ఆవల జగన్నాథం బృందం గురువారం చేపట్టిన నృత్యం ఆకట్టుకుంది. వెంకటేశ్వర సినిమా హాల్‌తోపాటు, పట్టణంలోని అన్ని వీధుల్లో వీరు నృత్యం చేశారు. వీరి నృత్యాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

పేదలకు వస్త్రదానం



వస్త్రదానం చేస్తున్న డాక్టర్ తాతయ్యలు దంపతులు

ఆమదాలవలస: మెట్టక్కివలసలో గల సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా 15 మంది నారాయణులకు స్థానిక వైద్యుడు పి.తాతయ్యలు దంపతులు, డాక్టర్ శుభాష్ చంద్ర దంపతులు గురువారం వస్త్రదానం చేశారు. పూర్వపు కన్వీనర్ ఎ.గజపతిరావు, వీఆర్వో బలివాడ వెంకటరమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు .

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆమదాలవలస రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. మండలంలోని కట్యాచార్యులపేటలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సంక్షేమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏపీఎం కూర్మారావు, వైద్యాధికారి ఎం.స్రవంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లోకి అంగన్‌వాడీలు

సారవకోట: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గత కొంత కాలంగా ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు విధుల్లో చేరుతున్నారు. సారవకోట మండలంలోని సారవకోట, అలుదు, సెక్టార్లలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు విధులకు హాజరవుతామని సీడీపీఓ కామాక్షికి గురువారం రాతపూర్వక పత్రాలు అందజేశారు. బుడితి, ధర్మలక్ష్మీపురం సెక్టార్లు, జలుమూరు మండలంలోని జలుమూరు సెక్టార్ నుంచి కొంత మంది విధులకు హాజరైనట్లు తెలిపారు.

నోషనల్ సర్వీస్ కల్పించాలి

పోలాకి: జీఓ నంబర్ 166లో సవరణలు చేసి, గ్రేడ్–2 వీఆర్వోలకు నోషనల్ సర్వీస్ కల్పించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు జి.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి వై.ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు పోలాకి మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన సంఘం సమావేశంలో ప్రభుత్వానికి వినయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 3,750 మందికి ప్రమోషన్ కల్పించిన విషయంలో ఆయన చేసిన మేలు మర్చిపోలేమని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సచివాలయాల్లో రిక్రూట్ అయ్యాక వీఆర్ఏలుగా గతంలో చేసిన అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవటంలో తలెత్తుతున్న సాంకేతిక కారణాలతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతున్న తీరును ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, దేవమ్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వల్ప వివాదం..

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఆడుదాం–ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహించారు. సత్యవరం రూరల్ సచివాలయం పరిధిలోని రెడ్డికిపేట, కరగాం సచివాలయం పరిధిలోని నర్సింగపల్లికి చెందిన కబడ్డీ క్రీడాకారుల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులు వివాదాన్ని సద్దుమణిగించి, మళ్లీ ఆటను కొనసాగించారు. రెడ్డికిపేట జట్టు విజయం సాధించిందని నరసన్నపేట పంచాయతీ ఈఓ చిన్నారావు తెలిపారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతి

టెక్కలి: మెళియాపుట్టి మండలం పెద్దమడి గ్రామంలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గిరిజన సంఘాల ప్రతినిధులు ఎస్.కుమార్, జి.రమణమూర్తి గురువారం టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామకంఠం పరిధిలోనిభూములను రీసర్వే చేయించి వాటిని పేదలకు కేటాయించడంతో పాటు ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్.రమేష్, ఎస్.వెంకట్రావు, ఎస్.రాజు, రవి తదితరులు ఉన్నారు.



సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గిరిజన సంఘాల ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో కూడారై మహాప్రసాద సేవ

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం కూడారై మహాప్రసాద సేవ నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆరుబయట ఉంచి, 108 పాత్రల్లో నైవేద్యం పెట్టి కూడారై మహా ప్రసాద సేవను నిర్వహించినట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కూడారై మహా ప్రసాద సేవలో పాల్గొన్న భక్తులు